మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం ప్రాంతంలో కాకరలోయ భగత్ సింగ్ జంక్షన్ వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పతాకాన్ని బోను లచ్చిఅమ్మ ఎగురవేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ బేగం మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధం చేస్తానని మాట ఇచ్చి తప్పారని అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మాట మరిచారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళా చట్టాలను కాపాడాలని, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల జయ, లావణ్య, కుమారి, పందిరి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ కాంపిటీషన్‌లో ఏయూ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇటీవల చెన్నైలోని వెల్టెక్ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ విసాయ్-2024లో తమ సత్తా చాటారు. విద్యార్థుల విభాగంలో 200 కళాశాలల విద్యార్థులు పాల్గొనగా ఏయూ విద్యార్థుల బృందం ప్రథమ బహుమతిని సాధించింది. నిర్వా హకులు ఇచ్చిన ప్రత్యేక అంశంపై నిర్వహించిన మరొక పోటీలో ఏయూ విద్యార్థుల బృందం ద్వితీయ బహుమతిని, మరొక బృందం కన్సలేషన్ బహుమతిని సాధించారు. ఏయూ విద్యార్థుల బృందం ప్రతిష్టాత్మకంగా స్పాన్సర్‌షిప్‌ను సాధించింది. వీల్స్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్-డెవలప్మెంట్) వి.పద్మనాభన్ విద్యార్థులకు స్పాన్సర్షిప్‌ను అందిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎస్.బాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డరోడ్డులో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో అడ్డురోడ్డు సమీపంలో జాతీయ రహదారికి అనుకుని ఒక గుర్తు తెలియని మృతదేహంను గుర్తించారు. స్థానిక ఎస్సై ఏ.విభూషణరావు అందించిన వివరాల ప్రకారం జాతీయ రహదారికి ఆనుకుని మృతదేహం ఉందని సమాచారం వచ్చిందని అన్నారు. దీంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందించామని తెలిపారు. నక్కపల్లి సిఐ జి.అప్పన్న మృతదేహాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 45 సంవత్సరాల ఉంటాయని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కూర్మన్నపాలెం సెంటర్ నుండి జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసిత సంఘం నాయకులు పులి వెంకట రమణారెడ్డి తెలిపారు. పెద గంట్యాడ ప్రాంతంలో పాదయాత్ర చేసి నిర్వాసిత కుటుంబాలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి అప్పారావు, కణితి అప్పల రాజు నమ్మి రమణ, మంత్రి గోపి, గొందేసీ ప్రభాకర్ రెడ్డి, శ్రీముసిరి శ్రీనివాసరావు, నమ్మి సింహాద్రి, నాయుడు, నమ్మి అప్పారావు, కాకినాడ అప్పల రాజు, సుధమల్ల ప్రసాద్, వంశీ, జగదీష్, ధర్మాల కనక రెడ్డి, అప్పల రెడ్డి, గురప్పా రెడ్డి పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యన్నా రాయణ, పర్యాటక శాఖ సిఈ, ఈఈ బృందం దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకుని, స్వామివారికి తమ తమ గోత్రనామాలతో సంకల్పం చేయించారు. ఈనెల 26 నుండి ఏప్రియల్ 1వ తేదీ వరకు జరుగనున్న శ్రీసుదర్శన నృసింహ మహా యజ్ఞం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టూరిజం సీఈవో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరాజు, రాంబాబు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి పింఛన్ అందజేత



విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలంలో సాగరం కాలనీలో కిడ్నీ వ్యాధి గ్రస్తుడికి రూ.10వేల పింఛన్‌ను ఎంపిపి తాళపురెడ్డి వెంకటరాజారామ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగరం సర్పంచ్ కోట్ని జయమ్మ సన్యాసినాయుడు, ఎంపిటిసి జగ్గారావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాండవ నదిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రమాదవశాత్తు తాండవ నదిలో పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై రామారావు తెలిపారు. తుని కొండవారిపేట కు చెందిన గంపల అప్పారావు (50) రిక్షా నడుపుకొని జీవిస్తున్నారని, కుటుంబ సమస్యల కారణంగా మద్యానికి బానిసై తాండవ నదిపై నడుస్తూ తాగిన మైకంలో ప్రమాదవశాత్తు నదిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడు తమ్ముడు గంపల దేవుళ్ళు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

పరిహారం ఇచ్చాకే పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లిలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూములు సేకరిస్తున్నారు. ఆ భూములు కోల్పోయిన రైతులకు, ఉపాధి కోల్పోతున్న కూలీలు, దళితులు, మత్స్యకారులకు ప్యాకేజీ ఇచ్చే వరకు ఈ భూములలో ఎటువంటి పనులు చేపట్టవద్దని బుచ్చి రాజు పేట కొత్తూరులో శనివారం జరిగిన నిర్వాసితుల సమావేశంలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాజు పేట సర్పంచ్ కాళ్ళ శ్రీని వాసరావు, అమలాపురం వైస్ సర్పంచ్ గంటా నర్సింగరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఆర్.గోవిందరావు, పి.బాబ్జీ, ఎం.బాబ్జీ, ప్రసాద్, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 62 పల్స్ పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు విజయవంతం చేయాలని కోరుతూ కిలగాడ వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిలగాడ వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ పల్స్ పోలియో కొరకు అప్పుడే పుట్టిన పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు.

కార్యక్రమంలో వైద్యా ధికారిణి శిరీష, ఆరోగ్య విస్తరణాధికారులు కె.సుబ్రహ్మణ్యం, కె.రామకృష్ణ, బి.కృష్ణవేణి, హెల్త్ సూపర్వైజర్ ఫిమేల్ సిహెచ్ వేదవతి, హెల్త్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూముల రీ సర్వేపై అభ్యంతరాలుంటే తెలపండి

విశాలాంధ్ర - ఆనందపురం: ఇనాం భూముల రీ సర్వేపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని తహశీల్దార్ హేమంత్‌కుమార్ అన్నారు. శనివారం బోని, సిర్లపాలెంలో గ్రామసభలు నిర్వహించి ఇనాం భూములకు సంబంధించి వివరాలు సేకరించారు. ఇనాం భూములకు సంబంధించి భూమిపై గల కౌలుదారులకు పేర్లపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నాసరే తెలియపరచాలని అలాగే గ్రామ సభకు సంబంధించి సర్వే వివరాలతో కూడిన జాబితాను సచివాలయ పరిధిలో నోటీస్ చేయడం జరిగిందని అభ్యంతరాలు లాంటివి ఏమైనా ఉన్నా సరే వెంటనే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రీ సర్వే డిటి, విఆర్ఓ పురుషోత్తం తదితరులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ

విశాలంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదగా జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్

పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హులైన వారు అందరికీ పట్టాలు అందజే శామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులు, మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి గేట్లు వితరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం ఆరోగ్య కేంద్రానికి ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ సంస్థ రూ.35వేలు విలువైన గేట్లను వితరణ చేశారు. ఈసందర్భంగా గేట్లను ట్రస్ట్ తరుపున పాస్టర్ ప్రేమదాస్ శనవారం ప్రారంభించారు. ప్రేమదాస్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం గేట్లు పాడైనట్లు తమకు సమాచారం రావడంతో ట్రస్ట్ తరుపున గేట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు ఆరోగ్య కేంద్రం వైద్యులు కావ్య, తులసి, సిబ్బంది ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాస్టర్లు ప్రేమకుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన విశాఖపట్నంలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి రాడిసన్ బ్లూ హెూటల్, వి-కన్వెన్షన్ హాళ్లను శనివారం ఆయన పరిశీలించారు. విజన్ వైజాగ్ పేరుతో రాడిసన్ బ్లూ హెూటల్లో నిర్వహించే కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరు కానున్నారని దానికి సంబంధించిన ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వారికి రవాణా, భోజన వసతి, ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి రాక, సమావేశం నిర్వాహణ, పారిశ్రామిక వేత్తలతో పరిచయ కార్యక్రమం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలెక్టర్ చర్చించారు. అనంతరం రాడిసన్ బ్లూ హెూటల్ నుంచి పీఎం పాలెంలోని వి-కన్వెన్షన్ హాలుకు చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితిని గమనించారు. స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంటు, సీడాప్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ప్రత్యేక కార్యక్రమాన్ని వి- కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యువతో పరిచయ కార్యక్రమం అనంతరం జరిగే ఇతర కార్యక్రమాల షెడ్యూల్‌పై పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులతో సమీక్షించారు. అక్కడ నుంచి రుషికొండ హరిత రిసార్ట్స్ సమీపంలో ఉన్న హెలిప్యాడ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి రాడిసన్ బ్లూ హెూటల్, వి-కన్వెన్షన్ హాలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకొనే రూట్ మ్యాప్ గురించి చర్చించారు.

రికార్డు సమయంలో కోడూరు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు నిర్మాణం

లేఔట్ ప్రారంభించిన మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పం, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవతో ఒక పారిశ్రామిక వాడ శరవేగంగా రూపుదిద్దుకుంది. అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లికి సమీపంలో కోడూరు వద్ద 59. 47 ఎకరాల స్థలంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు చేయాలని మంత్రి అమర్నాథ్ నిర్ణయించారు. వెంటనే ఏపి ఐఐసీ అధికారులను రంగంలోకి దించి, త్వరిత గతిన పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2022 అక్టోబర్ 30వ తేదీన దీనికి భూమి పూజ చేశారు. 2023 మార్చిలో ఈ లేఔట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సరిగ్గా సంవత్సర కాలంలోనే ప్లాట్లను ఏర్పాటు చేయటమే కాకుండా 40.57 కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇప్పుడు ఈ లేఔట్‌లో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి రాబోతోంది. దీనివలన చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతను అందించినట్టు అవుతోంది. అంతేకాకుండా అనకాపల్లి నియోజకవర్గ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. గత ప్రభుత్వాలు ఏవి ఇటువంటి ఆలోచనలు చేయలేదు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ఒకటొకటిగా అందుబాటులోకి రాబోతు న్నాయి.

కాగా ఈ ఎం.ఎస్.ఎం.ఈ పార్కును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ బిశెట్టి సత్యవతి శనివారం ప్రారంభించారు. రికార్డు సమయంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్కు అందుబాటులోకి రావడం పట్ల చిన్న తరహా పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టిడ్కో గృహాలను ప్రారంభించిన వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్‌లో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి 816 మంది లబ్ధిదారులతో టిడ్కో గృహాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేతల ప్రభుత్వమ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రహమాన్, పార్లమెంట్ పరిశీలకులు మళ్ల విజయ ప్రసాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యు లు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, 90వ వార్డ్ అధ్యక్షులు నమ్మి శ్రీను, 89వ వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు అండ

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఆపదలో ఉన్నవారిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదని, పేదవాడి తాలుక కష్టం కంట పడితే తక్షణమే స్పందించే ప్రభుత్వం తమదేనని డిప్యూటీ సియం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని పింద్రంగి గ్రామానికి చెందిన లెక్కల అప్పల రమణ ప్రమాదవశాత్తు గతంలో తన కుడి చేతిని కోల్పోయాడు. 10 రోజుల క్రితం పింద్రంగి గ్రామంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలలో పాల్గొన్న అనంతరం అప్పల రమణ మంత్రికి తారసపడి తన సమస్యను వివరించారు. మంత్రి వెంటనే స్పందించి వివరాలను స్వయంగా సేకరించి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా 3లక్షల రూపాయలు మంజూరయ్యాయి. చెక్కును స్వయంగా పింద్రంగి గ్రామంలో అప్పల రమణకు మంత్రి అందజేశారు. కె.కోటపాడు గ్రామనికి చెందిన వెర్ని మజ్జి గౌరీ ప్రమాదవ శాత్తు తన కాలిని పోగొట్టుకున్నారు. మంత్రి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించి 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. అయన వెంట జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు.

మహా పాదయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 3న తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. పాదయాత్రకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వెల్లడించారు. దీనికి సంభందించి కరపత్రాలను ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద ఆదివారం ఆవిష్కరించారు. గనిశెట్టి మాట్లాడుతూ ఆరు గంటలకి కూర్మన్నపాలెం జంక్షన్ నుండి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమై జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పాదయాత్ర ముగిస్తుందని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకోవడానికి కార్మికులు ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. ఈ ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని గనిశెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో పి.గోవిందరాజు, పిపి నాయుడు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర - చింతపల్లి: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శివ ప్రసాద్, జగదీష్ అన్నారు. శనివారం ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలతో సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి సోకకముందే ఆ వ్యాధి లక్షణాలను గురించి తెలుసు కోవాలన్నారు. వ్యాధి సోకిన వెంటనే ఆ వ్యాధిని గుర్తించి తగిన చికిత్స చేయించుకోవాలని సూచించారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ నమూనా పరీక్ష

విశాలాంధ్ర - ఎలమంచిలి: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి నమూనా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ఎలమంచిలి స్టేషన్ రోడ్డు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబ్జీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మీనాక్షి, సర్పంచ్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, జిల్లా నాయకులు ప్రసాద్, కౌశిక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సరోజినీనాయుడు వర్ధంతి

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని సోమవరం గ్రామంలో భారత కోకిల, స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సోమవరం గ్రామ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి. రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్చెర్ల టీడీపీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు, తాళ్లపాలెం టీడీపీ అధ్యక్షులు ఉల్లింగల రమేష్, చింతలపాలెం మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, మండల టీడీపీ అధికార ప్రతినిధి, గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సీఐ తనిఖీ



విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సీఐ రమేష్ పరిశీలించారు. పరీక్షా కేంద్రానికి వచ్చిన ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. 144 సెక్షన్ అమలులో ఉందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఎలమంచిలి: ములకలపల్లి మై హెూమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏటికొప్పాక గవర్నమెంట్ పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 634 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక వైద్య నిపుణులు (హిమోగ్లోబిన్, కళ్ళు, దంతములు, సాధారణ సమస్యలు, గైనిక్ సమస్యలు) మొదలగు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. మైహెూమ్ ఇండస్ట్రీస్ జి.ఎం. ఆపరేషన్స్ బి.రామస్వామి మాట్లాడుతూ మై హెూమ్ ఇండస్ట్రీస్ సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డి.జి.ఎం (పి. అండ్. ఎ) ఎల్.శ్రీనివాసరావు, దాకర్ట్ సాంబమూర్తి, డాక్టర్ ప్రియ, డాక్టర్ నరేష్, డిస్పెన్సరి సీనియర్ ఆఫీసర్ రాజు పాల్గొన్నారు.

పలు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్థానిక 79వ వార్డు పరిధిలో పలు పనులకు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఆల్ ఇండియా రేడియో స్టేషన్ (గౌరీ నగర్)లో 55 లక్షల రూపాయలతో బస్ స్టేషన్, ఎలక్ట్రికల్ ఫెసిలిటీ, బీటీ రోడ్డునకు, గల్లవానిపాలెం పెట్రోల్ బంక్ వెనుక 19.90 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు, కాలువలు, అగనంపూడి ప్రశాంతి నగర్ ఏరియాలో ప్రధాన గెడ్డలో 16 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు కరణం సత్యారావు, వెంకట్రావు, రెడ్డి సత్యనారాయణ , బోబ్బరి సూర్య, సింగిరి సింహాచలం, మార్స్ వెంకట్రావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

NOTICE

BEFORE THE HON'BLE DIST. CONSUMER DISPUTES REDRESSAL COMMISSION : GUNTUR

C.C No: 145 of 2023

Between :
Chebrolu Krupanandam ....Complainant
And
The Branch Manager, Kallas Chemicals ...Opposite Party
To,
The Branch Manager, Kallas Chemicals, Presently D.No:30-15-153-C5,2nd flor Pavan Enclave ,Daba Gardens, Vishakhapatnam -530020

పై నెంబరు C.C లో అపోజిట్ పార్టీలు అయిన మీకు గౌరవ కమీషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున గౌరవ కమీషన్ వారు మీకు నోటీసుకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయుగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది. 15-03-2024న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన శ్రీయుత కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీయుత కమీషన్ వారి అనుమతితో)

వాయిదా: 15-03-2024

యం.వి.వి.యస్.రాజు, కంప్లైనెంట్ తరపు అడ్వకేట్, మల్లికార్జునరావుపేట, గుంటూరు. సెల్ : 93473 79593

వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గ ఆరు మండలాల పరిధిలో వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని అరకు నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకురాలు శోభ హైమావతి పిలుపునిచ్చారు. శనివారం ముంచింగిపుట్ మండల కేంద్రంలో గల వైసీపీ పార్టీ కార్యాలయంలో మండలంలో గల పార్టీ నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ వైసిపి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి ఒక్కరు సైనికుల్లవని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టి 57 నెలలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టారని ఆమె అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని ఆమె పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం మండలంలోని పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలు అభిమానుల నుండి వివరాలను స్వీకరించిన ఆమె మీ ప్రతి సమస్య అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు సరికాదు

విశాలాంధ్ర - జీకే వీధి: తానేమి గంజాయి స్మగ్లర్‌ని కాను కదా, తనపై వ్యక్తిగత విమర్శలు ఎందుకని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. పాడేరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు ఎస్టీ కమీషన్ మెంబర్‌గా బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో సంతకం పెట్టారా లేదా అని ప్రశ్నిస్తే తన మీద కొందరు మైనింగ్ మాఫియా బినామీలు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. తాను గంజాయి వ్యాపారం చేయడం లేదని, ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం లేదన్నారు. మైనింగ్ వ్యాపారులకు సహకరిస్తున్నానా, అక్రమ ప్రాజెక్ట్‌దారులకు ఏజెంట్ నా, నేనేమైనా యువతకు మందు త్రాగించి తిప్పుకొంటున్నానా అని ప్రశ్నించారు. రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన నేను ప్రత్యేక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానన్నారు. దామనపల్లి పంచాయితీ కట్టుపల్లిలో కలర్ గ్రానైట్ తవ్వకానికి మైనింగ్ మాఫియా వస్తే అడ్డుకొన్నది ఆదివాసీ జెఏసి ఆ పంచాయితీ సర్పంచ్ పీసా కమిటీ అధ్యక్షుడు కుందేరి రామక్రిష్ణ, వీటన్నిటి మీద వైయస్సార్ సిపి పార్టీ, ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.

కొణతాల రామకృష్ణను అభినందించిన గెద్దం బుజ్జి

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులో అనకాపల్లి నుండి కొణతాల రామకృష్ణను పోటీలో దింపేందుకు పార్టీల అధిష్టానాలు నిర్ణయించిన నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి గెద్దం బుజ్జి అనకాపల్లిలో కొణతాల రామకృష్ణను కలిసి అభినందించారు. టిక్కెట్ దక్కించుకున్నందుకు కొణతాలకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులను పరిచయం చేశారు. ఈకార్యక్రమంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల జనసేన పార్టీ అధ్యక్షులు యగదాసు నానాజి, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగంపల్లి శ్రీనివాస్, పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు ఆచంట దొర, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, జగ్గన్నదొర తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్టు మనదే... విజయం మనదే

విశాలాంధ్ర - చింతపల్లి: తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య పొత్తు ఉన్నప్పటికీ పాడేరు నియోజకవర్గంలో బలంగా ఉన్న తెదేపాకే టిక్కెట్టు కేటాయించడం జరుగుతుంది తప్ప బలం లేని జనసేనకు పాడేరు సీటు కేటాయించడం జరగదని తెదేపా పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు రాజమండ్రి నారాయణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పొత్తులు పెట్టుకునేది ఇరు పార్టీలు సమన్వయంతో పని చేసి గెలుపు అవకాశాలు ఉన్న పార్టీకి అవకాశం కల్పించి ఆ పార్టీ అభ్యర్థి విజయానికి సమిష్టి గా కృషి చేయాలన్నదే పొత్తు యొక్క లక్ష్యం అన్నారు. ఈ క్రమంలో పాడేరు నియోజకవర్గంలో తెదేపా బలమైన శక్తిగా ఉందన్నారు. అధికార వైకాపా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలకు దీటైన పోటినిచ్చే పార్టీ తెదేపా అన్నారు.అటువంటి పార్టీని కాదని, మన్యంలో ఇప్పుడిప్పుడే బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తున్న జనసేనకు టిక్కెట్టు కేటాయిస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పాడేరు నియోజకవర్గంలోనే గాక, రాష్ట్రంలోనూ తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

మాతృశ్రీ బిల్డర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర - కొమ్మాది: మాతృశ్రీ బిల్డర్స్ అధినేతలు పి.వి.ఆర్ బ్రదర్స్. మాతృశ్రీ శివ,పివిఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మాతృశ్రీ, శ్రీరామ, కీ శే పోతిన అప్పారావు, సన్యాసమ్మ జ్ఞాపకార్థం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మధురవాడ బక్కన్నపాలెం 80 అడుగుల రోడ్డులో మాతృశ్రీ బిల్డర్స్ ద్వారా నిర్మించిన నూతన వెంచర్ ఆవరణలో వేసవికాలంలో తీవ్ర ఉష్ణోగ్రత ఉండడంతో వడదెబ్బకు స్థానిక ప్రజలు, కార్మికులు, విద్యార్థిని విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేసిన చలివేంద్రంను శనివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మాతృశ్రీ సంస్థల అధినేత పోతిన శివ మాట్లాడుతూ గత 5 సంలుగా మాతృశ్రీ బిల్డర్స్ చారిటబుల్ ట్రస్ట్, శ్రీరామబుద్ధ వెల్ఫర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, సామాజిక సేవతో సంతృప్తి కలుగుతుందని, కార్మికులకు పాదచారులకు, వాహనదారులకు వేసవి దాహార్తి తీర్చేందుకు మూడు నెలలపాటు మజ్జిగ, మంచినీరు, శీతలపానీయాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొమరపు శ్రీనివాస్, సంతోష్, పిళ్ళరేవతి రావు, పోతిన మురళి, కాగితాల ధీరజ్, దుక్క అప్పలరాజు, మాతృశ్రీ బిల్డర్స్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



గ్రామాల్లో సిపిఎం బృందం సమావేశాలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని శనివారం జీడిగుప్ప, ములకనపల్లి గ్రామాల్లో సిపిఎం బృందం సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు సిపిఎం బృందానికి వారి సమస్యలు వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా చేసిందేమీ లేదని నిర్వాసితులకు ఇంతవరకు ఏమి చేయలేదని గ్రామాల్లో కొంతమందికి రావాల్సి ఉన్న డబ్బులు పడలేదని తక్షణమే అమౌంటు వేయాలని వారు డిమాండ్ చేశారు. లౌకిక ప్రజాస్వామిక ఆచరణల గురించి కనీసం ఆలోచించడానికి కూడా వీల్లేని భయానక వాతావరణం అలుముకుంటోందని ఫలితంగా దేశ భవిష్యత్తు మునుపెన్నడూ లేనంతగా ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కదల కొండయ్య రెడ్డి, లక్ష్మణరావు, మల్లయ్య, ఖాదర్ పాల్గొన్నారు.

వెదురు ఉత్పత్తులు తయారీకి ప్రోత్సాహం

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని వెదురు ఉత్పత్తులు తయారు చేసే గిరిజనులకు ప్రోత్సహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీలోని సూర్లవాడ గ్రామంలోని వెదురుతో తయారు చేసే ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని వెదురుతో తయారు చేసే ఉత్పత్తులు గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వెదురు ఉత్పత్తులకు సంబంధించిన శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారిని రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో 30 రోజులపాటు శిక్షణతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వెదురుతో తయారు చేసే వెదురు ఉత్పత్తులకు శిక్షణ పొంది తయారుచేసిన వాటిని మైదాన ప్రాంతంలోని కొన్ని సిటీలకు మార్కెట్‌కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వెంట వెలుగు ఏపీడి ఎ. శ్రీనివాసరావు, వెలుగు కోఆర్డినేటర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి ఆలయ పున: నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డు పరిధి అశోక్ నగర్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ పున: నిర్మాణానికి ముందుకు వచ్చిన స్థానిక మహిళ సంఘ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో శనివారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన వైఎస్సార్సీపీ నగర ప్రధాన కార్యదర్శి గౌరీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సరగడం పత్ని రావు పాల్గొని ప్రత్యేక పూజలు గావించి ఆలయ పునర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎలిమిల్లి సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా విశాఖ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యురాలు మల్ల ధనలత, గౌరవ అధ్యక్షులు టంగుటూరి కామాక్షి, ఆదారి సుశీల, కోశాధికారి మంత్రి కనకమహాలక్ష్మి, వజ్రపు హరిత పాల్గొన్నారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం బోయపాడు గ్రామ శివారున కాలువగట్టు వద్ద నాటు సార కాస్తున్నారన్న ముందస్తు సమాచారంతో రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ ఎస్. వెంకయ్య సిబ్బందితో అక్కడకు వెళ్లి నాటుసారా కాస్తున్న బోయపాడు గ్రామానికి చెందిన కోసూరి రామారావు అను ఆసామిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటుసారా తయారీ కొరకు నిల్వవుంచిన 500 లీటర్ల పులియబెట్టిన బెల్లం ఊటను ధ్వంసం చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి పంపామని, మండల పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసిన, అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్ఎస్ఈలో 9 కోట్ల మంది పెట్టుబడిదారులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ 9 కోట్ల (90 మిలియన్లు) మంది ప్రత్యేక పెట్టుబడిదారులు (ప్రత్యేకమైన పీ ఏ ఎన్ లు) ను అధిగమించిందని ఎన్ఎస్ఇ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ చెప్పారు. శనివారం నాటి మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ మొత్తం ఖాతాల సంఖ్య 16.9 కోట్ల (169 మిలియన్లు) ను దాటిందన్నారు. ఎన్ ఎస్ ఈ లో ప్రత్యేక పెట్టుబడిదారుల రిజిస్ట్రేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన ధోరణిని చూశాయన్నారు. 6 నుండి 7 కోట్ల (60 నుండి 70 మిలియన్లు) ప్రత్యేక పెట్టుబడిదారులు పెరగడానికి తొమ్మిది నెలల సమయం పట్టగా, ఎనిమిది నెలల్లో కోటి (10 మిలియన్లు) పెట్టుబడిదారులు వచ్చారన్నారు. 8 నుండి 9 కోట్ల (80 నుండి 90 మిలియన్లు) కు కేవలం ఐదు నెలలు మాత్రమే తీసుకున్నారన్నారు.

ఈ కాలంలో, రోజువారీ కొత్త ప్రత్యేక రిజిస్ట్రేషన్‌లు అక్టోబర్ 2023లో దాదాపు 47,000 నుండి ఈ సంవత్సరం జనవరిలో 78,000 మధ్య నమోదయ్యాయన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మానవత సేవా సంస్థ సేవలు పాయకరావుపేటలో ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పట్టణ ంలోని జగతా అప్పారావు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 112 యూనిట్లతో 70వేల మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 575 ఫ్రీజర్ బాక్సులు, 65 శాంతి రథాలు, 20 అంబులెన్సులు, 15 వాటర్ ట్యాంకులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాయకరావుపేటలో శాంతి రథాన్ని, ఫ్రీజర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అలాగే మావనత స్వచ్ఛంద సేవా సంస్థ పాయకరావుపేట యూనిట్ కార్యవర్గం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాలేపల్లి చిన్నబాబు, కో చైర్మన్‌గా కొత్తపల్లి చిట్టిబాబు, కన్వీనర్‌గా యేల్చూరి వెంకట సత్య ప్రసాద్, డైరక్టర్లుగా తోట నగేష్, గూటూరు శ్రీనివాసరావు, పచ్చిగోళ్ల రాజబాబు, పెదిరెడ్డి చిట్టిబాబు, కంభంపాటి రమణ, మామిడి వెంకటేశ్వరరావు, దాసరి రాజ్‌కుమార్ ఉన్నారు. అలాగే అడ్మిస్ట్రేటివ్ కమిటీలో అధ్యక్షులుగా టెక్కలి రామకృష్ణ, కార్యదర్శిగా మొల్లేటి నారాయణమూర్తి, ఉపాధ్యక్షుడుగా కరుటూరి లక్ష్మీనారాయణ, కోశాధికారిగా దుద్దుపూడి వీర వెంకట సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా వంగలపూడి లోవరాజు ఉన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, ధనిశెట్టి బాబూరావు, యాళ్ల వరహాలబాబు, సంస్థ రాష్ట్ర కన్వీనర్ కోదూరి రాధా పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్ ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరి ంచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మార్చి 4వ తేదీన ఫార్మసీ కళాశాల సమావేశ మందిరంలో విమెన్ ఆఫ్ ది యూనివర్సిటీ కార్యక్రమాన్ని, మార్చి 6న ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో 'ఇన్స్పైర్ ఇంక్లూజన్ కౌంట్ హెర్ ఇన్-ఏక్సలరేటింగ్ జెండర్ ఈక్వాలిటీ త్రూ ఎకనామిక్ ఎంపవర్మెంట్ అంశంపై సదస్సును, మార్చి 7వ తేదీన ఏయూ కన్వెన్షన్ సెంటర్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. వీటితో పాటు విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రధానం చేస్తారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ.పల్లవి, మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్ల్ అప్, ఏయూ యునైటెడ్ స్టూడెంట్ క్లబ్‌లు దీనిలో భాగస్వాములవుతున్నాయి.

నేడు లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మధు కుమార్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1973 లో కేవలం రెండు తరగతి గదులు, 120 మందితో ఆరంభమై నేడు 4500 మంది విద్యార్థులు కలిగి ఉన్నామన్నారు. 10 ఎకరాల సువిశాలమైన ప్రాంగణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలూ ప్రయోగశాలలు , 450 మంది సిబ్బంది ఉన్నారన్నారు. ప్రస్తుత ఉపాధి అవకాశాల దృష్ట్యా ఆధునిక నైపుణ్యతలతో పారిశ్రామిక నైపుణ్యతల శిక్షణను అందించే ప్రయత్నంలో భాగంగా కళాశాల కొన్ని కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు తెలిపారు. విద్యలతో పాటు కళాశాల నందు వివిధ క్రీడలను, ఎన్ సీ సీ ఎన్ఎస్ఎస్, కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. కళాశాల పూర్వ విద్యార్థులు రంజీ ట్రోఫీ జాతీయ క్రీడలలో పాల్గొన్నారనన్నారు. డా.బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు కె.జయ భారత్ రెడ్డి, గౌరవ అతిథులుగా ఏయు విసి ఆచార్య పీవీజిడి ప్రసాద్ రెడ్డి, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు పాల్గొంటారని కళాశాల అధ్యక్షులు ప్రొఫెసర్ కె.సి. రెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు.

అభిప్రాయ సేకరణపై నిరసన

విశాలాంధ్ర - దేవీపట్నం: తమ అనుమతి లేకుండా ఓట్లను తిరిగి యధావిధిగా మార్చాలని కోరితే అధికారులు అభిప్రాయ సేకరణ చేపట్టడం సరికాదని దేవీపట్నం డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ వద్ద నిరసన వ్యక్తం చేసారు. దేవీపట్నం మండలంలో తొయ్యేరు దేవీపట్నం గ్రామాలకు చెందిన 2475 ఓట్లను జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలోకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమకు ఇంకా పునరావాస సమస్యలు తీరకుండానే తమ అనుమతి లేకుండా ఓట్లను బదిలీ చేయటం పై రెండు గ్రామాల ప్రజలు నుంచి తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై మీడియా లో కథనాలు రావటంతో ఎన్నికల కమిషన్ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఇదే సందర్భంలో బదిలీ అయిన ఓట్లను యధాతదంగా రంపచోడవరం నియోజకవర్గంకు మార్చాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఏ నియోజకవర్గం లో ఉంటారో చెప్పాలని అభిప్రాయ సేకరణకు వచ్చారు. దీనిపై వైసిపీ టిడిపి నాయకులు పోలిశెట్టి శివ రామ కృష్ణ, సిద్ధా సత్యనారాయణ, బుర్రే ఆనందరావు, లంకా హరిచంద్రుడు మాట్లాడుతూ ఇప్పుడు అభిప్రాయ సేకరణ చేయటం వలన గ్రామస్తులు మధ్య విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్‌పోలో విశాఖ సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్ విజయకేతనం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ కోర మండల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇటీవల దశలవారీగా జరిగిన "ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్ పో"లో బీ హెచ్ ఈ ఎల్ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ విజయకేతనం ఎగురవేసింది. ఈ ఎక్స్ పోలో 42 పాఠశాలలు పాల్గొన్నాయి. సంసిద్ధ స్కూల్లో గ్రేడ్ ఏడవ తరగతికి చెందిన చి " రేచల్ తన్వి, చి "ఏంజలీనా మార్టిన్, చి "ఎస్.తన్వి జట్టు రూపొందించిన ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి గాను 10 వేల రూపాయలు చెక్కు అందచేయబడింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల చైర్మన్ వాసా శ్రీనివాసా, డైరెక్టర్ మాధవి, సీఈవో ఇందు, పాఠశాల ప్రిన్సిపల్ భారతి, వైస్ ప్రిన్సి పల్ శెట్టిగ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులకు చిన్నారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంలో చిన్నారులకు కృషి అంకితభావం వినూత్న సాధన ప్రథమ స్థానానికి తీసుకు వచ్చాయని అంటూ తోటి అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండలో అనాధ మృతదేహానికి దారకొండ యుసిఐఎం పాస్టర్ సిపిఎం సీబీఎం పాస్టర్ సంఘ సభ్యులు అందరూ కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కొన్ని సంవత్సరంల క్రితం నర్సీపట్నం ప్రాంతం నుండి గద్దం నాయుడు తన భార్య దారకొండకు వలస వచ్చి బిక్షాటన చేసుకుంటూ జీవించేవారు. సంవత్సరం క్రితం భార్య మృతి చెందింది. శనివారం గద్దం నాయుడు కూడా మృతి చెందాడు.

వీరికి ఎవరు బంధువులు లేరు. అనాధగా దారకొండ కమ్యూనిటీ హాల్లో మృతి చెందగా దారకొండ గ్రామస్తులు అలాగే క్రైస్తవ సంఘ సభ్యులు అందరూ కలిసి అంత్యక్రియలు నిర్వహించారు.

ఐమాక్స్ లైట్స్ ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం సమీపంలోని దుర్గానగర్ రైల్వే పై ఓవర్ జంక్షన్లో ఏర్పాటు చేసిన నూతన ఐమాక్స్ లైట్స్ ను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 95వ వార్డులో దుర్గానగర్, చీమలాపల్లి, శేషాద్రి నగర్, పొర్లుపాలెం, వరలక్ష్మి నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్.టి.సి కాలనీ, పాపయ్యరాజుపాలెం, భవానినగర్, శతాబ్ది నగర్ ప్రాంతాలలో జీవీఎంసీ నిధులు 10.35 లక్షలతో ఐమాక్స్ రింగ్ పోల్స్ లైటింగ్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాళ్ళ సురేష్, వీడీవి ప్రసాద్, పెంటకోట శంకర్, కాళ్ళ రాము, బొడ్డు దేముడుబాబు, బొట్ట గోవింద్, రాపర్తి అప్పారావు, సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గొట్టిపల్లి న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం యాన్యువల్ క్రియేటివ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్యామ్ మాథ్యూస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉన్నతమైన విద్యను అందించినట్లయితే విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వార్షిక నివేదికను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయ శ్యామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

విశాలాంధ్ర - ఎలమంచిలి రూరల్: ఎలమంచిలి పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపుదారులకు మున్సిపాలిటీ రాయితీ ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇంటి పన్నులు, ఖాళీస్థలం పన్నులు చెల్లింపుదారులు 2023 - 2024 సంవత్సరము వరకు ఉన్న బకాయి ఏక మొత్తంలో తేది 31/03/2024 లోపు పూర్తిగా చెల్లిస్తే అపరాధ రుసము లేకుండా చెల్లించుటకు ప్రభుత్వం అవకాశము కల్పించిందన్నారు.

మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర - చీడికాడ: మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్యా ప్రధాన కార్యదర్శి మూర్త శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో మహాజన సోషలిస్ట్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. మాదిగ అమరవీరుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు చేసిన త్యాగాలు ఆశయాలు మరువలేనివని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రతి కార్యకర్త వారి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగం మండల నాయకులు మారడుపూడి నాగరాజు, కంటిపాము సంతోష్, కంటిపాము మంగయ్య, కంటిపాము గుమ్మాలు, ఏలుచూరి పైడిరాజు, కలిగొట్ల ప్రదీప్, అర్చన బొర్రా పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి కళ్యాణం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని నర్సింగబిల్లి, జట్టపురెడ్డి తుని, చింతలపాలెం గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 12వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం గ్రామ పురోహితులు గోరుగుంతల భాస్కరరావు, ఆలయ అర్చకులు వెలమూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం నర్సింగబిల్లి వెంకన్న స్వామి వారి ఆలయంలో కన్నుల పండుగగా జరిగింది. జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల టీడీపీ అధ్యక్షులు కాయల మురళీధర్, జట్టపురెడ్డి తుని సర్పంచి కోన నాగేశ్వరరావు అరుణ, చింతలపాలెం సర్పంచి కొట్టే రాము, జట్టపురెడ్డితుని ఎంపీటీసీ సభ్యులు షేక్ దర్గా, నర్సింగబిల్లి పాల సొసైటీ అధ్యక్షులు కసిరెడ్డి కన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు మజ్జి ప్రసాదరావు, బుదిరెడ్డి చిట్టిబాబు, కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన గోవింద పట్నాయక్

విశాలాంధ్ర - పెందుర్తి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ పట్నాయక్ శనివారం ఉదయం కలిశారు. విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయానికి వచ్చిన వైవి సుబ్బారెడ్డికి గోవింద పట్నాయక్ తో పాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

నాటుసారా బట్టీలపై దాడులు

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట: మండలంలో నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తులను, అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై ఈశ్వరరావు తన సిబ్బందితో కలిసి కొండపాలెం గ్రామంలో 600 లీటర్ల నాటుసార తయారీకి సంబంధించిన పులుపును 20 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. అనంతరం తురకలపూడి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్ద ఉన్న 13 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని ఇరువురుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



పల్స్ పోలియోకి రంగం సిద్ధం

విశాలాంధ్ర - పద్మనాభం: మండల పరిధిలో ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి తెలిపేరు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అవ్వడానికి మండలం లో అన్ని శాఖలు సహకరించాలి అని ఆయన కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో పల్స్ పోలియో చుక్కలు వేయడానికి బూత్ లు ఏర్పాటు చేసేమనీ తెలిపేరు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బూత్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని, ప్రతి బూత్ లోనూ నలుగురు సిబ్బంది వుంటారని చెప్పేరు.పీ హెచ్ సీ పరిధి లో వున్న ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం పెట్టుకున్నమని తెలిపేరు. ఆదివారం పోలియో చుక్కలు వేయని పిల్లలకు సోమ, మంగళ వారాల్లో సిబ్బంది ఇంటింటికీ తిరిగి వేస్తారని చెప్పారు. ఇటుక బట్టీలు, పొలాలులో నివసించే ప్రాంతాలు లను హై రిస్క్ ప్రాంతాలు గా గుర్తించి మొదటి రోజునే పోలియో చుక్కల మందు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాన వైద్యాధికారి తెలియజేశారు. విద్య, పంచాయితీ, మండల అభివృద్ధి, పోలీస్, మాత శిశు సంక్షేమ శాఖ లాంటి శాఖల సహకారం తీసుకున్నా మన్నారు. నూరు శాతం ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా కృషి చేస్తున్న ట్టు చెప్పేరు. అన్నీ శాఖ ల అధికారులు, సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.

హుకుంపేట: పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా నిర్వహించ తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవం తంచేయాలని డిఎండిహెచ్ఓ జమా ల్ బాషా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరుతూ శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నుండి ప్రధాన రహ దారి మీదుగా సంత బైలు, కామ య్యపేట జంక్షన్ వరకు పల్స్ పోలి యో ర్యాలీ నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా డిఎండి హెచ్ఓ మాట్లాడుతూ నిండు జీవి తానికి రెండు చుక్కలు ఎంతో అవస రమని ఈతరుణం లో ఐదేళ్ల లోపు చిన్నారులను పోలియో కేంద్రాలకు తీసుకెళ్లి పల్స్ పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు. అంగవైకల్యాన్ని నిర్మూలించడంలో భాగంగా ఏర్పాటు చేయనున్న పోలి యో కేంద్రాలకు మండల, గ్రామస్థా యి నాయకులు, ప్రజాసంఘాల నా యకులు పలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సహకారాలు అందించి విజయవం తం చేయాలని ఆయన కోరారు.స్థానిక బస్ స్టాప్ లో కూడా పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణ చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని వైద్యాధికారిణి నీ ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారినీ గాయత్రి, సూపర్వైజర్స్,ఫార్మసిస్ట్ చిట్టిబాబు, ఎమ్ ఎన్ ఓ గుండన్న, వైద్య సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: పోలియో ఆదివారం ఏర్పాట్లలో భాగంగా వైద్యాధికారి నేతృత్వంలో నెల్లిపాక గ్రామంలో నెల్లిపాక పీహెచ్సి సిబ్బంది పోలియో ఆదివారం అవగాహనా ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ప్రత్యూష్ మాట్లాడుతూ

పోలియో నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా ఈ మార్చి 3 న పోలియో నిర్వహిస్తున్నారని, అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేద్రంలో పోలియో చుక్కల వేస్తారని, పిల్లలకు పోలియో వ్యాధి సోకకుండా నివారించేందుకు 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్. అరుంధతి, సూపర్వైజర్ సీతమ్మ, పి. హెచ్. సి. సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే సంబంధిత అధికారులను

ఆదేశించారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణం నుండి పల్స్ పోలియో చుక్కల ర్యాలీని ప్రాజెక్ట్ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని మొదటి రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో పిల్లలకు చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శిరీష, రాధిక, వినోద్ కుమార్, పవన్, ఎంపిహెచ్ఓ పీటర్ పాల్గొన్నారు.

గూడెం కొత్త వీధి: మండలంలోని పెదవలసలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ చేశారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో ప్రోగ్రాంకి పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 1170 మందికి పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోమలి ఎస్.శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్, బాలరాజు ఎం.పి హెచ్.ఈ.ఓ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి: పల్స్ పోలియో వ్యాధి నుండి రక్షణ పొందేందుకు నిండు జీవితాలకు రెండు చుక్కలు చాలు అని

ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కే.సౌమ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం పీహెచ్సి ఎంపిహెచ్ఈఓ జాన్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలియో ఆదివారం నిర్వహించనున్నట్టు తెలిపారు. 0 నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను విధిగా వేయించాలన్నారు. ఈ ప్రచారంలో ఆరోగ్య సహాయకులు సత్యారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: ఈనెల మూడవ తేదీ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణారెడ్డి

కోరారు. శనివారం మర్రిపాలెం గ్రామంలో విద్యార్థులతో నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కేంద్రమైన గంగవరంలో వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ ల మానవహారం నిర్వహించారు. మంగ డాక్టర్ భావన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తల్లిదండ్రులు విధిగా వేయించాలన్నారు. ఎవరో బహిరంగ మల్ల విసర్జన చేయరాదని, చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో పాఠశాల సిబ్బంది వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమం పై ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ఐసిడిఎస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైద్యాధికారి టి డేవిడ్ మాట్లాడుతూ పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమం ఆదివారం నుంచి మూడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో కొన్ని పోలియో బూత్ లు నిర్వహించడం జరుగుతున్నదని ప్రతి బూత్ నకు నలుగురు సభ్యులు టీం గా విధులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు.ఈ పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డకు అనగా 0 వయసు నుండి ఐదు సంవత్సరంల వయసుగల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించవలెనని సోమ మంగళవారంలలో కూడా ఆరోగ్య సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి ఇంకా పోలియో చుక్కలు ఎవరైనా వేయించుకోలేని వారు మిగిలి ఉంటే వారికి కూడా వేయించవలెనని దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని ఈ దేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలని సదస్సులో తెలియజేసి అనంతరం గ్రామంలో ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమం ఆవశ్యకతను కోసం ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు టి డేవిడ్ కెవిన్, పీహెచ్ఎన్ లలితా కుమారి, ఎం పి హెచ్ ఈ ఓ కోసు శ్రీనివాసరావు దొర, హెచ్ వీ వసంత, రమణ, సచివాలయం ఏఎన్ఎంలు, సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎం ఎల్ హెచ్ పి లు హెల్త్ అసిస్టెంట్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే ప్రత్యేక హెూదా సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఎం.వి.ఆర్ రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. రాహుల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ షర్మిల పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీ పూర్వ వైభవంతో ముందుకు సాగుతుందన్నారు. అనంతపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమా వేశంలో పార్టీ అధికారంలోకి వస్తే కుటుంబానికి రూ. 5 వేలు చొప్పున అందజేస్తామని జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ప్రకటించారని తెలిపారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు పదేళ్లపాటు ప్రత్యేక హెూదా కల్పించేందుకు రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రకటించారని తెలిపారు. హెూదా ఇస్తామన్న నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, ముఖ్యమంత్రి హెూదా అనుభవిస్తూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అడగడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో మండలంలోని పాల్తేరు, ఎస్.నర్సాపురం గ్రామాల చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాసా రామకృష్ణ, మాసా శ్రీను, మాసా గోవిందు, మాసా వీరబ్బాయి, మాసా రాజయ్య, బండి బాబ్జి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు మోర్త సింహాచలం, ప్రగడ చక్ర రావు, మురుకుర్తి గంగరాజు, సుంకర సూర్య వతి, హేమంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - పీఎం పాలెం: యువత ప్రతి ఒక్కరు సామాజిక స్ఫూర్తితో క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని వక్తలు అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి, బొట్టవానిపాలెం శివార్లలో గత 15 రోజులుగా నిర్వహి స్తున్న ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిసాయి. స్థానిక మధురవాడ పరిధిలో 24 జట్లు పోటీ పడగా ఎస్.ఎన్.డి. చంద్రంపాలెం విజేతగా నిలిచింది. ద్వితీయ తృతీయ స్థానాలలో బొట్టవానిపాలెం, వాంబే కింగ్స్ క్రికెట్ జట్లు ట్రోఫీలను అందుకున్నాయి. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గణేష్ (పోలార్డ్)ఎస్.ఎన్.డి.టీం,బెస్ట్ బ్యాట్స్ మాన్ అశోక్ వాంబే కింగ్స్.. ట్రోఫీలు అందు కున్నట్లు నిర్వాహకులు ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీల నిర్వాహకులు పోతిన ఆనంద్ (ఎం.సి.బి.) విళ్ళ ఆనంద్, నాగోతి శ్రీను, మీడి యాకు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి 5వ వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్య నారాయణ, కోర్రాయి సురేష్. కనకదుర్గ సప్లయర్స్ ఈవెంట్స్., కార్తీక్, జగ్గుపిల్ల నరేష్, శ్రీకాంత్ రెడ్డి, విళ్ళ రమణ (లారీ ఓనర్), విళ్ళశ్రీను,జగ్గుపల్లి నాని, సునీల్ కుమార్ పోలిమాటి తదితరులు హాజరై వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరిక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత కలుగుతుందని అన్నారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకునే అవకాశం ఉంటుందని,పసి వయస్సు నుండి క్రీడల మీద దృష్టి పెడితే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసినట్లేనని, ఈతరం యువత క్రీడల పట్లమక్కువ చూపడం ఎంతో విశేషమన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తితో మెలగాలని అన్నారు ఆరోగ్యవంతమైన ఆటలతో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం శుభ పరిణామమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు.

ప్రాథమిక దశ నుండి విద్యార్థులను చైతన్య పరచాలి

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ప్రాథమిక దశ నుంచి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ టి ఎస్ ఆశా జాస్తి, ఆర్టిఎన్ కరుణ తెలిపారు. శనివారం పలు ఎంపీపీ పాఠశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, జీవితం, విద్య ఎంతో కీలకం, పౌష్టికాహారం, ఆరోగ్య అంశంపై రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలు పాఠశాలలను సందర్శించి రోజంతా అక్కడ విద్యార్థులతో గడిపారు. ఈ సందర్భంగా ఆర్టిఎన్ ఆశా జాస్తి, ఆర్టిఎన్ కరుణ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సమాజంలో ఎలా మెలగాలి ఎలా ఉండాలి ఆత్మరక్షణ తదితర అంశాలపై నిశితంగా వివరించడం జరిగిందన్నారు. ఆర్టిఎన్ శివకుమార్ ఆర్టిఎన్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పించడం వారంతా చైతన్యవంతులు కావడానికి దోహదపడుతుందన్నారు. తదుపరి విద్యార్థులకు ఆటవస్తులు పౌష్టికాహార ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సర్వీసెస్ డైరెక్టర్ ఆశా జాస్తి, రోటరీ వైజాగ్ కపుల్స్ సెక్రెటరీ ఆర్వీఎస్ రాజు, రోటరీ చైర్పర్సన్ నిత్య జాస్తి, రోటరీయన్ మాధవి, రోటరెరియన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ ఆలయ అభివృద్ధికి చర్యలు: ఈఓ శిరీష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆశీల్ మెట్ట సమీపంలోని సంపత్ వినాయగర్ ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా శనివారం బాధ్యతలు చేపట్టిన దేవదాయ ధర్మాదాయ శాఖ విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష చెప్పారు. వంశపారంపర్య ధర్మకర్త చోళన్ నుండి ఆమె ఈ బాధ్యతలు స్వీకరించారు 2018 నవంబర్ 16న దేవస్థానంకు ఈఓ మినహాయింపు ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చింది.అయితే ఐదేళ్ల కాల పరిమితి గత ఏడాది నవంబర్ 14తో ముగియడంతో ఆలయ పాలనను దృష్టిలో పెట్టుకొని దేవదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఆలయానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సంపత్ వినాయగర్ ఆలయానికి ఈవో అవసరం ఉందంటూ భక్తులు కూడా పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో దేవదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన సహాయ కమీషనర్ కె. శిరీష మాట్లాడుతూ సంపత్ వినాయర్ ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన వసతులు కల్పి స్తామని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఇంతవరకు ఆలయ పూర్తి భాద్య తలు నిర్వహించిన చోళన్ కొత్త ఈఓ శిరీషకు దేవ స్థానం బాధ్యతలను అప్పగిస్తూ లేఖను అందజేశారు.

నేడు జిల్లాలో పల్స్ పోలియో: డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జిల్లావ్యాప్తంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వి.జగదీశ్వరరావు పేర్కొన్నారు. మార్చి 3న జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల్లోను, అన్ని వార్డు, విలేజి సచివాల యాల్లోనూ వేయడం జరుగు తుందని తెలిపారు. వీటితో పాటు అన్ని బస్సు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలతో పల్స్ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని అన్నారు. మార్చి 3న పోలియో బూత్ లలో వాక్సిన్ వేసుకోని చిన్నారులను గుర్తించి వారికి 4, 5 తేదీల్లో జిల్లా అంతటా, 6న జీవీఎంసి పరిధిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకు 2,65,820 డోసుల పోలియో టీకాలు అందుబాటులో ఉంచినట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో 1,002 పోలింగ్ కేంద్రాలు, 74 మొబైల్ బృందాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. 0-5 వయస్సు లోపుగల 2,08,163 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసేందుకు అన్ని సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీనికోసం 4,220 మంది వేక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బంది పని చేస్తున్నట్లు చెప్పారు.

900 లీటర్ల నాటు సారా ధ్వంసం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని ఈదటం గ్రామం శివారులో నాటు సారా తయారు చేస్తున్న వారిపై సీఐ పి. అప్పలరాజు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పోలీసులు నిర్వహించిన దాడిలో సారా తయారు చేస్తున్నవారు పారిపోగా, సారా తయారీ చేయడం కోసం ఉంచిన 900 లీటర్ల పులుపును ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జోగారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

5 నుంచి ఎఫ్ 25 ప్రో ఒప్పో విక్రయాలు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఒప్పో ఇండియా ఎఫ్ 25 ప్రో ఫైవ్ జీ ని రెండు స్టోరేజ్ వేరియంట్‌లలో విడుదల చేసింది. వరుసగా రూ. 23,999 (128 జీ బీ) రూ.25,999 (256 జీ బీ) వద్ద రిటైల్ చేయబడింది. ఈ స్మార్ట్‌ఫోన్-కొత్త లావా రెడ్ కలర్‌లో అందుబాటులో ఉంది-దీని ముందు వెనుక షూటర్‌లలో 4 కె వీడియో రికార్డింగ్‌తో 64 ఎం పీ వెనుక ట్రిపుల్-కెమెరా సెటప్, 6.7-అంగుళాల సరిహద్దులేని అమో ఎల్ఈడి డిస్ప్లే, ఆక్టా-కోర్ డైమెన్సిటీ 7050 ఎస్ ఓ సీ , 67 డబ్ల్యూ 5000 ఎం. వేగంగా ఛార్జింగ్ బ్యాటరీ. ఇది ఐ పీ 65 రేటింగ్‌ను కలిగి ఉంది మరియు స్లిమ్ 7.54 ఎం ఎం ప్రొఫైల్‌ను కలిగి ఉంటుంది, అయితే స్కేల్‌లను కేవలం 177 జీ వద్ద టిల్ట్ చేస్తుందని ఈ ఆవిష్కరణ గురించి వ్యాఖ్యానిస్తూ, ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ సావియో డిసోజో తెలిపారు.

సమయానికి తెరుచుకోని సచివాలయం

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ సచివాలయం-1 సిబ్బంది సమయపాలన పాటించలేదు. 10.30 అయినా గాని సచివాలయం తెరవలేదు. ఎంతో మంది గ్రామస్తులు రైతులు సచివాలయానికి వచ్చినా గాని సచివాలయం తెరుచుకోక పోవడంతో చాలామంది గ్రామస్తులు వెనుతిరిగారు.

ఎప్పుడు సచివాలయం తెలుస్తారో ఎప్పుడూ మూసివేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దారకొండ 1 సచివాలయంలో ఉంది. అలాగే పూర్తి స్థాయి సిబ్బంది ఎప్పుడూ కూడా సచివాలయంలో ఉండటం లేదు. సిబ్బంది సచివాలయంలో ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.

టిడ్కో గృహాలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పద్మనాభ నగర్, కొమ్మాది, మంత్రిపాలెం, పెద గంట్యాడ, దువ్వాడ ప్రాంతాలలో 230.68 కోట్లతో నిర్మించిన 3216 గృహాలు అందులో 192 గృహాలు కేవలం ఒక్క రూపాయికే లబ్ధిదారులకు అందించి ఏక కాలంలో 800 మంది లబ్ధిదారులతో కలిసి ఒక ప్రత్యేక సత్యనారాయణ స్వామి వ్రతం చేయించి పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు జరిపి మాజీ టీటీడీ చైర్మన్, రాజ్య సభ సభ్యులు .వై.వి.సుబ్బారెడ్డి ,విశాఖ పశ్చిమ నియోజక వర్గ సమన్వయ కర్త, విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ , టిడ్కో చైర్మన్

జమ్మాన ప్రసన్న కుమార్ ,డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ,స్థానిక కార్పొరేటర్ శ్రీ.బెహరాభాస్కర్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇంటి తాళాలుతో పాటుగా రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎస్ఈ డి.నరసింహ మూర్తి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ డి.సుధాకర్, యూసీడీ పీడీ కే.వి.పాపు నాయుడు, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.ఉమా మహేశ్వరి, సంధ్య యూ.సి.డి.సిబ్బంది, సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తనివ్వకండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈ నెల 1 నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆదరా బాదరాగా పరీక్ష కేంద్రాలకు అతి కష్టం మీద చేరుకుంటున్న వైనాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు,శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి ట్రాఫిక్ ఇబ్బందులు కారణంగా ఆలస్యం,పరీక్షల సమయానికి ఆయా కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా, సిబ్బంది సంఖ్యను పెంచి,ఎప్పటికపుడు ట్రాఫిక్ క్రమ బద్ధీకరించేలా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల పోలీసు ఎస్పీలు,కలెక్టర్లకు కమిషన్ చైర్పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులుంటే apscpcr2018 @gmail.com ఫిర్యాదులందిస్తే సత్వరం ఆయా జిల్లా ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలిచ్చేందుకు సర్వం సంసిద్ధంగా ఉన్నట్టు సీతారాం తెలిపారు.

జగనన్న ఇళ్ల పట్టాల హక్కు పత్రాల పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ లబ్ధిదారులకు జారీ మరో అడుగు ముందుకేసి లబ్ధిదారులకు ప్రభుత్వం రూపాయి ఖర్చుతో రిజిస్ట్రేషన్ చేయించి హక్కు పత్రాన్ని అందజేయడం శుభ పరిణామమని శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆశ భావం వ్యక్తం చేశారు. ఆనందపురం పంచాయతీలో 300 మందికి పైచిలుకు పట్టాలు అందించగా 277 మందికి రిజిస్ట్రేషన్లు చేయడం జరిగింది రిజిస్ట్రేషన్ జరిగిన 277 మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలను శనివారం శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చూపించే ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ప్రభుత్వ హయాంలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని ఇల్లు నేను పేద కుటుంబాలకు సొంత ఇంటి కలలు నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశ్లో శ్రమించే ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే ఈనాడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు ఈ ప్రభుత్వ హయాంలో 72 కోట్లు విద్య పైన ఖర్చు చేసి బడుగు బలహీన వర్గాల పిల్లలు మేలైన విద్యను అభ్యసించాలనే సదుద్దేశంతో విద్యారంగంలో పెను విప్లమాత్మకమైన మార్పులు తీసుకొచ్చి రాష్ట్రం విద్యారంగంలో అభివృద్ధి చెందే విధంగా చేశారని నిరుపేద కుటుంబాల పిల్లలకు సీబీఎస్సీ విద్య కాకుండా ఐబి విద్య అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ, మక్కువ చూపిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిఅని ప్రభుత్వంపై నిందలు మానుకొని ప్రజల యొక్క అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జగనన్న ఇళ్ల పట్టాల హక్కు విడుదల పత్రం బడుగు బలహీన వర్గాలకు ఒక వరం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంక సత్యం, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, జెడ్పిటిసి కోరద వెంకటరావు, వైస్ ఎంపీపీ పాంద్రంగి శ్రీను, బొట్ట రామకృష్ణ, బి ఆర్ బి నాయుడు, మహంతి శివాజీ, చందక సూరిబాబు, ఎమ్మార్వో హేమంత్ కుమార్, ఎంపీడీఓ అప్పలనాయుడు స్థానికులు పాల్గొన్నారు.